సంచలన వార్తా పత్రిక
# లీడర్
సంపుటి:8 సంచిక:148 విశాఖపట్నం డిసెంబర్ 27 బుధవారం 2006

# మహిళలకు రుణాలు

రోలుగుంట, డిసెంబర్ 26 (న్యూస్‌లీడర్): రాష్ట్రీయ గ్రామీణ వికాసనిధి భువనేశ్వర్ వారి సహకారంతో స్థానిక సమిద స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు రుణాలు మంగళవారం పంపిణీ చేసారు. ఈ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఎన్.గోవిందరావు మాట్లాడుతూ నిరాదారంగా ఉన్న మహిళలను ఆదుకొనే బాగంగానే ఈ రుణాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ రుణాలు సద్వినియోగం చేసుకొని జీవనోపాధి మెరుగు పరచుకోవాలని కోరారు. ఎం.పి.పి.శెట్టి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ స్థానిక సమిద సంస్థ ఆధ్వర్యంలో ఒక్కప్రక్క డ్రాప్‌వుట్స్ మరో ప్రక్క మహిళలను ఆదుకొనే పథకాలు అమలుపై ఆశక్తి కనబరస్తున్న సంస్థ కార్యదర్శి డి.వీరబద్రరావుని అభినందించారు. రుణాలు పొందిన ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సకాలంలో రుణానలు తీర్చి సంస్థకు మంచిపేరు తీసుకు రావాలని మహిళలను కోరుతూ సంస్థ కార్యదర్శి వీరబద్రరావు మాట్లాడుతూ ఆర్.వి.జి.ఎన్. ద్వారా ఈ సహాయం రెండవ ధపాగా 75 వేల నగదును 150 మంది లబ్ధిదారులను 10 గ్రామాల నుండి ఎంపిక చేసి రుణాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుర్ల సత్యవతి, కొవ్వూరు ఎం.పి.టి.సి. గుములూరు శ్రీను, సంస్థ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
# వార్త
బుధవారం 27, డిసెంబరు 2006 12 పేజీలు

## 'ఆదాయాన్నిచ్చే మార్గాన్నే ఎంచుకోవాలి'

రోలుగుంట, డిసెంబర్ 26, ప్రభాతవార్త

రుణ సహాయం పొందిన అభ్యర్థులు వాటి ద్వారా ఆదాయాన్నిచ్చే మార్గాన్ని ఎన్నుకొని లాభాలు పొందాలని ఎంపిపి శెట్టి సత్యన్నారాయణమూర్తి అన్నారు. మండలానికి చెందిన సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గ్రామీణ వికాస నిధి(భువనేశ్వర్) వారి సహకారంతో 60మంది మహిళలకు 75వేల రూపాయల రుణాలను మంగళవారం ఎంపిపి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ గ్రామీణ వికాస్‌నిధి ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఎన్.గోవిందరావు, కొవ్వురు ఎంపిటిసి యర్రంశెట్టి శ్రీనివాసరావు, సమిద సంస్థ కార్యదర్శి వీరభద్రరావులు ప్రసంగించారు.

అమ్మ వెచ్చని ఒడి పాపాయికి రక్షణ... **పర్యావరణ పరిరక్షణ దినోత్సవ శుభాకాంక్షలతో...**

చెట్టు చల్లని నీడ జగతికే పరిరక్షణ

పర్యావరణ పరిరక్షణకు ఉద్యమించి... పచ్చని వృక్షసంపద పెంపొందించు

విశాఖజిల్లా ప్రజలకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం అనగా తే.30-6-2004 న శుభాకాంక్షలతో...

WITH BEST COMPLIMENTS FROM

| | | |
|---|---|---|
| **S.V.S.Prakasarao**<br>Secretary: Visakha Rural Development Society, Anakapalli.<br>Ph: 226833. President: Vision Network | **A.Sashidhar**<br>Secretary: SPURTHEE Service Society, 2nd Street, Saradanagar, Anakapalli. Ph: 231054<br>Secretary: Vision Network | **V.L.V.S.Murthy**<br>Secretary: Sri Mahila Vikas Samstha, Anakapalli. Ph: 230841<br>Vice President: Vision Network |
| **A.G.Maheswararao**<br>Secretary: Himagiri Rural Development Society, Butcheyyapeta, Ph: 224357, Treasurer: Vision Network | **O.Vidhya Sagar**<br>Secretary: REEDS, Yelamanchili, Ph: 231293<br>Director: Vision Network | **E.V.Jagannadharao**<br>Secretary: AWARD Service Society Kasimkota, Ph: 220408.<br>Director: Vision Network |
| **M.Nageswararao**<br>Secretary: CADARE, Thimmarajupeta, Ph: 257738<br>Director: Vision Network | **D.Veerabadrarao**<br>Secretary: Sanghamithra Development, Association, Ravikamatam, Ph: 226896.<br>Director: Vision Network | **V.Suresh**<br>Secretary: Priyadarshini Service Organisation, Vaddadi,<br>Ph: 222403. Director: Vision Network |

**G.Vara Lakshmi,** Secretary: Navjeevan Mahila Mandali, Timmarajupeta. Ph: 257790. Director: Vision Network

**Members NGOs of VISION Network, Anakapalli**


ఈనాడు 30/6/2004

## మహిళలు పొదుపుబాటలో పయనించాలి

రావికమతం, అక్టోబరు 1 (న్యూస్‌టుడే): మహిళలు పొదుపు చేయడం ఎంతముఖ్యమో తీసుకున్న అప్పులను సకాలంలో చెల్లించడం అంతే ముఖ్యమని, దీని వల్ల మరింతమందికి ఆర్థికసహాయం పొందే అవకాశం కలుగుతుందని ఎమ్డీఓ వి.వి.రామ్మోహనరావు సూచించారు. రాష్ట్రీయ గ్రామీణ వికాస నిధి (ఆర్.జి.వి.ఎన్) భువనేశ్వర్ వారి ఆర్థిక సహకారంతో సంఘమిత్ర డెవలప్‌మెంట్ అసోసియేషన్ సంస్థ దొండపూడిలోని 48 మంది మహిళా లబ్ధిదారులకు ఆదాయ అభివృద్ధి ప్రోగ్రాం కింద ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్డీఓ రామ్మోహనరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్.జి.వి.ఎన్. ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఎన్.గోవిందరావు, సమిధ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు, ప్రతినిధులు మూర్తి, దేముడు, నానాజీ తదితరులు మాట్లాడారు.

ఈనాడు 2/10/04


# ఈనాడు
# విశాఖపట్నం

శనివారం 2 అక్టోబరు 2004 | 12 పేజీలు

ఆంధ్రప్రభ
విశాఖపట్నం
బుధవారం 27 డిసెంబర్ 2006 ✻ 12 పేజీలు

# స్వయం సహాయక బృందాల మహిళలకు రుణాలు పంపిణీ

**రోలుగుంట, డిసెంబర్ 26, (కె.ఎన్.ఎన్.):** రాష్ట్రీయ గ్రామీణ వికాస నిధి పేరిట సమిధ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాల మహిళలకు మంగళవారం గ్రామంలో రుణాలు పంపిణీ చేశారు. మహిళల ఆదాయ అభివృద్ధి పథకంలో భాగంగా పంపిణీ చేసిన ఈ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎం.పి.పి. శెట్టి సత్యనారాయణమూర్తి అన్నారు. మహిళలు సమిద సంస్థ ద్వారా పొందే ఆర్థిక సహాయంతో మంచి ఆదాయాన్ని పొందే కార్యక్రమం ఎంచుకొని తమ జీవనప్రమాణస్థాయి పెంచుకోవాలని కోరారు. అర్.జి.[illegible].ఎన్.ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఎన్.గోవిందరావు మాట్లాడుతూ, ఈ రుణాలను మహిళలు ఒక ప్రణాళిక ప్రకారం ఖర్చుచేసి లాభాలు పొందాలన్నారు. సమిద కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ సంస్థకు ఆర్.జె.వి.ఎన్. ద్వారా రెండువ దఫా ఆర్థిక సహాయం రావడం జరిగిందని, దీనిలో సంస్థకు 2.55లక్షల రూపాయలు రుణం మంజూరైందని, దీనిలో 10 గ్రామాల నుండి సుమారు 150 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. ఈరోజు 60మందికి రూ. 75 వేలు రుణాలు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఎం.పి.టి.సి. జి.శ్రీను, సేవా సంస్థ కార్యదర్శి, సంస్థ సిబ్బంది గణేష్, దేవి, కనకరత్నం, నాయుడు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎం.పి.పి. సత్యనారాయణమూర్తి

4 విశాఖపట్నం బుధవారం 27-12-2006

# నర్సీపట్నం జోన్




రుణాల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి

## ఎంపిపి చేతుల మీదుగా రుణాల పంపిణీ

(ప్రజాశక్తి విలేకరి-రోలుగుంట)

రుణాలను ఉపయోగించి ఆదాయాన్ని పెంచుకోవాలని ఎంపిపి శెట్టి సత్యనారాయణ అన్నారు. సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యాన రాష్ట్రీయ గ్రామీణ వికాస నిధి భువనేశ్వరవారి సహకారంతో లబ్ధిదారులకు మంగళవారం రుణాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు జీవన ప్రమాణస్థాయి పెంచుకోవాలని సూచించారు. ఆర్‌జివిఎస్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఎన్.గోవిందరావు మాట్లాడుతూ, తమ సంస్థ సేవలను వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ రుణాలను తిరిగి చెల్లించాలన్నారు. మరింత మందికి రుణాలు అందించేందుకు సహకరించాలని కోరారు. సంస్థ ప్రతినిధి డి.వీరభద్రరావు మాట్లాడుతూ, సంస్థకు ఆర్‌జివిఎస్ ద్వారా రెండవ దపా ఆర్థిక సహాయానికి రూ. 2.55 లక్షలు మంజూరయ్యాయన్నారు.

ఆంధ్రజ్యోతి

# నర్సీపట్నం జోన్



బుధవారం 7 27-12-2006

## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

రోలుగుంట, డిసెంబర్ 26(ఆన్‌లైన్): సమాజం లోని మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుని తమ జీవన ప్రమాణస్థాయిని పెంచుకోవాల్సిందిగా ఎంపిపి శెట్టి సత్యనారాయణమూర్తి కోరారు. మంగళవారం స్థానిక స్వచ్ఛంద సంస్థ 'సమిద' ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాల మహిళలకు ఆదాయ అభివృద్ధి పథకం కింద రుణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి మాట్లాడుతూ , డ్వాక్రా మహిళలు ఆదాయాన్ని సమకూర్చే వృత్తులను ఎన్నుకుని, తద్వారా తమ జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకోవాల్సిందిగా కోరారు. ఆర్‌జివిఎస్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఎన్.గోవిందరావు మాట్లాడుతూ రుణాలు పొందిన మహిళలు సదరు నగదును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పది గ్రామాల నుంచి ఎంపిక చేసిన లబ్ధిదారులకు 75వేల రూపాయలను ఎంపిపి రుణాలుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 'సమిద' సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు, కొవ్వూరు ఎంపిటిసి గుములూరు శ్రీనివాసరావు, సిబ్బంది నగేష్, దేవి, కనకరత్నం, నాయడు, కుమార్‌లతోపాటు వివిధ గ్రామాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపిపి శెట్టి సత్యనారాయణమూర్తి

# ఆంధ్రభూమి

# విశాఖపట్నం

బుధవారం 27 డిసెంబర్. 2006 — 12 పేజీలు


రోలుగుంట, డిసెంబర్ 26: ఆదాయం పెంపొందించే వృత్తులను ఎన్నుకొని తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించాలని మండల పరిషత్ అధ్యక్షుడు శెట్టి సత్యనారాయణమూర్తి సూచించారు. స్థానిక సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గ్రామీణ వికాస నిధి (భువనేశ్వర్) సహకారంతో మంగళవారం మహిళలకు రుణాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం.పి.పి.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ తాము తీసుకున్న రుణాలను కుటుంబ ఖర్చుల నిమిత్తం వినియోగించకుండా ఆదాయం పెంచే వృత్తులపై పెట్టుబడి పెట్టి లాభాలను ఆర్జించాలన్నారు. లేని పక్షంలో వారు తీసుకున్న రుణం చెల్లించలేని పరిస్థితి ఎదురవుతుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తూ ముందుకు సాగాలన్నారు. ఆర్.జి.వి.ఎస్. ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఎన్.గోవిందరావు మాట్లాడుతూ సమిద స్వచ్ఛంద సంస్థ సేవలు వినియోగించుకుని కుటుంబ జీవన విధానంలో ఆదాయాన్ని పెంచుకుని ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సమిద కార్యదర్శి డి. వీరభద్రరావు మాట్లాడుతూ ఆర్.జి.వి.ఎస్.ద్వారా రెండవ దఫా ఆర్థిక సహాయం కింద 2.55లక్షలు మంజూరైందని, ఈమొత్తాన్ని మహిళలకు అందచేస్తున్నామన్నారు. అనంతరం చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన 60 మంది మహిళలకు 75వేల రూపాయలను ఎం.పి.పి. సత్యనారాయణమూర్తి, ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఎన్. గోవిందరావు, కొవ్వూరు ఎం.పి. టి.సి. గుములూరు శ్రీనివాసరావులు రుణాలు పంపిణీ చేశారు. పలు గ్రామాలకు చెందిన మహిళలు హాజరయ్యారు.



రుణాలు పంపిణీ చేస్తున్న ఆర్.జి.వి.ఎస్.ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ గోవిందరావు, చిత్రంలో ఎం.పి.పి. సత్యనారాయణమూర్తి ఉన్నారు

విశాఖపట్నం
ఆంధ్రజ్యోతి
29 జనవరి 2009 గురువారం 12 పేజీలు



రుణాలు అందిస్తున్న సర్పంచ్ ఎర్రిబాబు

## రుణాలు పంపిణీ

వి.శరభవరం(రోలుగుంట), జనవరి 28(ఆన్‌లైన్): మండలంలోని వి.శరభవరం గ్రామంలో సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యలో ఆదాయ అభివృద్ధి పథకం కింద బుధవారం లబ్ధిదారులకు రుణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్రీయ గ్రామీణ వికాస నిధి సీనియర్ ప్రాజెక్టు నిర్వహణ అధికారి ఎస్.గోవిందరావు మాట్లాడుతూ 150 మంది మహిళా సభ్యులకు పది లక్షల రూపాయల నిధులు మంజూరైందని, దీనిలో మొదటి విడతగా రెండు లక్షల రూపాయలు విడుదల అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బిత్తర ఎర్రిబాబు, సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖపట్నం
వార్త
గురువారం 29, జనవరి 2009 12 పేజీలు

## మహిళలు ఆదాయ మార్గాలను చేసుకోవాలి

నర్సీపట్నం టౌన్, జనవరి 28, ప్రభాతవార్త

మహిళలు తమ ఆదాయ మార్గాలను అభివృద్ధి చేసుకోవాలని తద్వారా స్వయం ఉపాధికి కృషి చేయాలని రాష్ట్రీయ గ్రామీణ వికాస్‌నుంచి భువనేశ్వర్ శాఖకు చెందిన నిర్వాహణాధికారి ఎస్.గోవిందరావు తెలిపారు. సంఘమిత్ర ఆధ్వ ర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆదాయ అభివృద్ధి పథకం కింద మహిళలకు రుణా లు పంపిణీ చేశారు. స్వయం సహాయ బృందాలను 150మంది సభ్యులను ఎంపికచేసి వారికి పది లక్షల రూపాయల రుణాలను మంజూరు చేసినట్లు వివరించారు.

సూర్య
విశాఖ జిల్లా
29 జనవరి 2009 గురువారం పేజీలు 12

## రుణాల పంపిణీ

రోలుగుంట; మేజర్‌న్యూస్:సమిత స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని విశరభవరం గ్రామంలో ఆదాయాభివృద్ధి పథకం కింద రుణాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథు లుగా రాష్ట్రీయ గ్రామీణ వికాస నిధి(ఆర్‌జివిఎస్) భువనేశ్వర్, సీనియర్ ప్రాజెక్టు నిర్వాహణాధికారి ఎన్ గోవిందరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ సమిద స్వచ్ఛంధ సంస్థ నిర్వహిస్తున్న స్వయం సహాయక బృందం నుంచి 150 మంది మహిళా సభ్యులకు 10 లక్షల రూపా యలు రుణం మంజూరైందన్నారు. దీనిలో భాగంగా మొదటి విడతగా 2లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగిందని కార్యదర్శి వీరభద్రరావు వివ రించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఎర్రిబాబు, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
సంపుటి : 10 సంచిక : 181 విశాఖపట్నం, జనవరి 29 గురువారం 2009

## 'సమిద' స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో రుణాల పంపిణీ

నర్సీపట్నం, జనవరి 28(న్యూస్‌లీడర్): మండలంలోని వి.శరభవరం గ్రామంలో 'సమిద' స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఆదాయాభివృద్ధి పథకం క్రింద రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గ్రామీణ వికాసనిధి భువనేశ్వర్, సీనియర్ ప్రాజెక్ట్ నిర్వహణాధికారి ఎన్.గోవిందరావు హాజర్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమిద స్వచ్ఛంధ సంస్థ స్వయం సహాయక బృందాల నుంచి 150మందిని ఎంపిక చేసిన మహిళా సభ్యులు 10లక్షల రూపాయలు రుణం అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సభ్యులు ఆదాయ మార్గాలను అభివృద్ధి పర్చుకోవాలని, తద్వారా వలసలు నిరోధించాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిత్తర ఎర్రిబాబు చేతుల మీదుగా సభ్యులకు రుణాలను పంపిణీ చేసారు.